వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 67 మంగళవారం | 05 సెప్టెంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5



# ఘనంగా గురుపూజోత్సవం

గురుపూజోత్సవం సందర్భంగా విద్యా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం రోడ్డులోని ఆకుతోట కన్వెక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, జిల్లా వాద్యాశాఖాధికారి వాసంతి, స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ-రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

-వరంగల్ వాయిస్, వరంగల్

# 3 హ్యాట్రిక్ అయ్యే పనేనా..?



వివరాలు 2లో..



**ఉద్యమంలో ఉర్రూతలూగించిన కేసీఆర్ ప్రసంగాలు**

**ఆ తర్వాత కూడా అదే జోరు**

**అవి వినేందుకు ఎగబడిన జనం**

**ఆయన వెనకాలే నిలిచిన తెలంగాణ సమాజం**

**నేడు ఆకట్టుకోలేకపోతున్న ఆయన ఉపన్యాసాలు**

**ప్రజలకు, ఆయనకు మధ్య పెరుగుతున్న గ్యాప్**

**మూడో సారి కలిసొచ్చేనా అన్న అనుమానాలు**

ఒకప్పుడు సీఎం కేసీఆర్ ఉపన్యాసాలు ఉర్రూతలూగించేవి. తెలంగాణ ఉద్యమంలో ప్రజల్లో కదలిక రావడానికి అవే ఉపయోగపడ్డాయి. అధికారం రాకముందు వరకు కేసీఆర్ అంటే ప్రజల్లో ఒక ఆరాధనా భావం ఉండేది. తెలంగాణ దీనజనోద్ధారకుడని అంతా భ్రమించారు. అధికారం వచ్చాక కూడా అలాంటి నమ్మకంతోనే ఉంటూ వచ్చారు. కేసీఆర్ రాకతో తెలంగాణలో అనూహ్య మార్పులొస్తాయని, నిరుద్యోగ సమస్య తీరుతుందని అందరూ భావించారు. కానీ క్రమంగా భ్రమలు తొలగిపోయాయి. గత రాజకీయవేత్తల్లానే కేసీఆర్ వైఖరిలో కూడా మార్పు వచ్చింది. నీళ్లు, నిధులు, నియామకాలను అటకెక్కించారు. ప్రజలతో నేరుగా సంబంధాలు లేకుండా చేసుకోవడంతో ప్రజలకు, ఆయనకు మధ్య గ్యాప్ పెరిగింది. దీంతో హ్యాట్రిక్ సాధించాలన్న అధికార పార్టీకి ఎదురీత తప్పడం లేదు. మూడో సారి కలిసొచ్చేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి



## పాఠశాలల్లో చిన్ని కృష్ణుల సందడి

ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

ఆకట్టుకున్న వివిధ వేషధారణలు

4లో



8లో..

## స్వచ్ఛత దిశగా అడుగులు

- అత్యుత్తమ పారిశుద్ధ్య విధానాలు అమలు
- మేయర్ గుండు సుధారాణి
- ఇంగ్లాండ్ డిప్యూటీ కాన్సులేట్ గ్యారెత్ విన్ ఓవెన్ నగర పర్యటన
- కుడా కార్యాలయంలో అధికారులతో సమావేశం

# హ్యాట్రిక్.. అయ్యే పనేనా?



**ఉద్యమ సమయంలో ఉర్రూతలూగించిన కేసీఆర్ ప్రసంగాలు**

**ఆ తర్వాత కూడా అదే జోరు**

**అవి వినేందుకు ఎగబడిన జనం**

**అందుకే ఆయన వెనకాలే నిలిచిన తెలంగాణ సమాజం**

**నేడు ఆకట్టుకోలేకపోతున్న ఆయన ఉపన్యాసాలు**

**ప్రజలకు, ఆయనకు మధ్య పెరుగుతున్న గ్యాప్**

**మూడో సారి కలిసొచ్చేనా అన్న అనుమానాలు**

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** తెలంగాణ ఉద్యమ సమయంలో అసెంబ్లీలో మాట్లాడినా, బహిరంగ సభల్లో మాట్లాడినా కేసీఆర్ ఉపన్యాసాలకు జనం విపరీతమైన భావోద్వేగాలకు గురయ్యేవారు. రాజీనామాలు చేసి ఉప ఎన్నికలకు వెళితే ఉద్యమనేతగా ఉన్నప్పుడు ప్రజలు పెద్ద ఎత్తున ఆయన సభలకు రావడం కోసం పరుగులు పెట్టేవారు. ఏ నేత అయినా వచ్చి మాట్లాడితే..కేసీఆర్ ముందు దిగదుడుపే అన్నట్లుండేవారు. కేసీఆర్ సభలో కరతాళ ధ్వనుల మధ్య రెచ్చగొట్టే ఉపన్యాసాలు చేసేవారు. ఆయన మాట్లాడిన తర్వాత జనం ఆ ప్రసంగాలను నెమరు వేసుకునే వారు. గత ఎన్నికల ముందు వరకు ఆయన ఛరిష్మా చెక్కు చెదరలేదు.

## రొటీన్‌గా..

కేసీఆర్ ఉపన్యాసాలు ఇప్పుడు రొటీన్‌గా, సాదాసీదాగా అనిపిస్తున్నాయి. ప్రత్యర్థులపై ఆయన ఎంత తీవ్రమైన ఆరోపణలు చేసినా వాటిని జనం అంతగా పట్టించుకోవడం లేదు. డైలాగుల్లో పంచ్ ఉండడం లేదు. ఆయన ఇచ్చే హామీలు, చేసే ప్రకటనలు చూసి జనం నవ్వుకుంటున్నారు. రాజకీయ నాయకుల మాటల్లో, చేతల్లో నిజాయితీ లేకపోతే వారి విలువ ప్రశ్నార్థకం అవుతుందనడానికి కేసీఆర్ అనుసరిస్తున్న రాజకీయ విధానాలే కారణంగా చెప్పుకోవచ్చు. ఆయన ఒకే ఒక్క గీత గీసుకుని ప్రజలకు దూరంగా ఉండడం, రాజదర్బార్ నుంచి బయటకు రాకవపోవడం, జనంతో మమేకం కాలేక పోవడం వంటివి అలవర్చుకున్నారు. ఇచ్చిన హామీలు కోకొల్లలుగా ఉండడం వంటివన్నీ మైనస్ పాయింట్లుగా చెప్పుకోవాలి.

## ఉద్యమ నేతలకు దూరం..

కేసీఆర్ రెండో సారి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయనలో చాలా మార్పులు వచ్చాయి. అప్పటి వరకు ప్రజలతో మమేకమైన ఆయన ఎందుకనో ప్రజలతో నేరుగా సంబంధాలు లేకుండా చేసుకున్నారు. ప్రజలకు తనకు మధ్య వారధి కట్టుకున్నారు. అంటే ప్రజలకు అందనంత దూరం తన పరిధిని పెంచుకున్నారు. నాలుగు కాలాలపాటు రాజకీయాల్లో నిలదొక్కుకోవాలని అనుకునేవారు క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోవడం, వాటికి పరిష్కారం చూపడం అవసరం. కానీ అలా జరగడం లేదన్న ఆరోపనలు వినిపిస్తున్నాయి. ఇకపోతే ఉద్యమంలో తకు చేదోడువాదోడుగా ఉన్న నేతలను కూడా కేసీఆర్ పక్కన పెట్టారు. కోదండరామ్ లాంటి వారిని దూరం చేసుకున్నారు. చివరకు ఈటెల రాజేందర్ లాంటి వారిని కూడా పొగబెట్టి పంపించేశారు. అంతకుముందు విజయశాంతి, నరేంద్రను పంపించేశారు. తెలంగాణ ఉద్యమంతో సంబంధం లేని వారంతా మంత్రులుగా వెలగబెడుతున్నారు. ఇవన్నీ కూడా చిత్రగుప్తుడి చిట్టాల్లా ప్రజల మనసుల్లో బలంగా నాటుకున్నవే. వాటిని తొలగించడం అంత ఈజీ కాదు.

## పెరుగుతున్న గ్యాప్..

ప్రజాస్వామ్యంలో ప్రజలతో ఎంతగా సఖ్యతగా ఉంటే అంతగా జనం ఆదరిస్తారు. అధికారం ఎప్పుడూ మన చెంతనే ఉంటుందని భ్రమించడం మంచిది కాదు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ లాంటి వారు కూడా మట్టి కరిచారు. సచివాలయానికి, ప్రగతిభవన్‌కు జర్నలిస్టులను దూరం పెట్టడం, రాజకీయ నేతలతో మమేకం కాకపోవడం, సొంత పార్టీ నేతలను కూడా దూరంగా పెట్టడం లాంటి చర్యలను అవలంబించడం వంటివి రాజకీయాల్లో చెల్లవు. ఒకప్పుడు ఆకాశమంత ఎత్తుకు ఎదిగిన నేత కూడా మాట్లాడిందే మాట్లాడుతూ, ఎదుటివారిని అదేపనిగా తిప్పి కొడుతూ, ఇతరుల తప్పులను విమర్శిస్తూ తాను కూడా అదే తప్పులు చేస్తున్నప్పుడు ప్రజలు ఆలోచిస్తారు. వారు మనకన్నా రెండాకులు ఎక్కువే చదివారన్న ధ్యాసలో రాజకీయ నాయకులు ఉండాలి. ఎంతోకాలం బురిడీ కొట్టించలేమని అనుకోవాలి. అలాంటి వారు ప్రజల దృష్టిలో చులకలన కాక తప్పదు.

## ఆత్మపరిశీల అవసరం..

కాళేశ్వరం, నిరతంర విద్యుత్, మిషన్ భగీరథ, పెన్షన్లు వంటివి ఎంతగా అమలు చేసినా ..అవన్నీ కూడా కేసీఆర్ తనకుతానుగా తన గొప్పగా చెప్పుకోవడం సరికాదు. తెలంగాణ ప్రజల జీవితాలను బాగు చేస్తానని ఉద్యమించి వచ్చినప్పుడు గతం కన్నా భిన్నంగా చేయడం కర్తవ్యం. కేసీఆర్‌ను అవతార పురుషుడగా ఆయన పరివారం కీర్తించడం కూడా జనాలకు రుచించండం లేదు. కేసీఆర్ ప్రభుత్వాన్ని అత్యంత అవినీతి ప్రభుత్వంగా విపక్షాలు అభివర్ణిస్తున్నాయి. మియాపూర్ భూముల కేసు, నయాం డైరీ, డ్రగ్స్ కేసు, పేపర్ల లీకేజీ కేసు, ఎమ్మెల్యేల కొనుగోలు కేసుల వంటివన్నీ కల్పిత కథలుగా మార్చేశారు. ఇవన్నీ మనం ఎంతగా మర్చిపోయినా జనం మదిలోంచి తుడిపేయలేం. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ నిర్వాసితులను ఎంతగా హింసించిందీ మరచిపోరు. ఇలా ఒక్కో విషయంలో కేసీఆర్ ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం పోరాడిన జనాలకు కేసీఆర్ ఇచ్చిన హామీలను గుర్తు చేసుకోవాలి. మాటలతో వారిని ఆనందపుచ్చినా...అది తాత్కాలికమే అని గుర్తించాలి. అవినీతి, అక్రమ సంపాదన ఎల్లకాలం నిలవదు. ఆ సంపాదన నిరంతరం కాపాడదు.

## పార్టీ కార్యకర్తలే నమ్మని పరిస్థితి..

విచిత్రమేమంటే కేసిఆర్ చేస్తున్న విమర్శలు బీఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల్లోనే ఆత్మవిశ్వాసం కలిగించడం లేదు. కేంద్రంపై కావచ్చు, కాంగ్రెస్, బీజేపీలపైనా కావచ్చు..విమర్శలు పెద్దగా రక్తి కట్టడం లేదని గుర్తించాలి. గతంలో కనపడినంత ఊపు క్రమక్రమంగా తగ్గిపోవడానికి ప్రధాన కారణం తెలుసుకోవాలి. ప్రజలతో సయోధ్యను ఏర్పర్చేందుకు అవసరమైనంత వేగంగా చర్యలు తీసుకోవాలి. కోల్పోయిన ఊపును సంపాదించడం సాధ్యమవుతుందా అన్నది కూడా ఆలోచించాలి. అందుకు ఏం చేస్తే మంచిదన్న వివేచన చేయాలి. ప్రజలు కేవలం పెన్షన్లు, డబ్బులకే ఓట్లేస్తారని అనుకోరాదు. విపక్షాల నుంచి వచ్చే విమర్శల ఆధారంగా చర్యలు తీసుకోవాలి. ధరణి పొరపాట్లపై ఎదురుదాడి చేయకుండా సరిచేయాలి. చేస్తున్న పనులు మంచివా కావా ఆలోచించాలి. ప్రజల్లో పటిష్టమైన నాయకుడిగా నిలబడడానికి అవసరమైన చర్యలు తీసుకుంటూ..లోపాలను సరిదిద్దుకునే సమయమిదే. అప్పుడే రాజకీయాల్లో ఎదురులేని నేతగా ఎదగడానికి ప్రజలు కూడా దోహదపడతారు.



# చెవిలో పూలతో నిరసన

## 6వ రోజుకు చేరిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు సమ్మె

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలోని అన్ని కేడర్ ఉద్యోగులును రెగ్యులరైజ్ చేయాలన్న డిమాండ్ తో చేపట్టిన సమ్మె మంగళవారం 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా చెవిలో పూవులు పెట్టుకొని నిరసన తెలియజేసినట్లు నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా వెల్లడించారు. గత 20సంత్సరాలుగా ఆరోగ్య శాఖలోని జాతీయ ఆరోగ్య మిషన్ లో చాలీ చాలనీ జీతంతో కాలం వెళ్ళదీస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కరోనా కాలంలో ప్రాణాలను లెక్కచేయకుండా పనిచేసినప్పటికి గుర్తించకపోవటం బాధకరం అన్నారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర నాయకులూ సరిత, వేణు, మౌనిక, వైకుంఠం రాజేష్, శ్రీనివాస్, ప్రశాంత్, కుమార్ అభిషేక్, మాధవ్ రావు, రాజేష్ గౌడ్, శ్రీనివాస్, అర్చన, స్రవంతి పాల్గొన్నారు.








# దొంగల హల్ చల్..

## పట్టపగలే భారీ చోరీ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** పట్టపగలే వరంగల్ నగరంలో దొంగల హల్ చల్ చేశారు. మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాయత్రి రెసిడెన్సి ఫ్లాట్ నెంబర్ 504లో ఎనిమిది తులాల బంగారంతోపాటు రూ.18 వేల నగదును దొంగిలించారు. అదేవిధంగా వద్దిరాజు ఇన్ఫ్రా ఫ్లాట్ నెంబర్ 101లో నివాసముంటున్న రామారావు ఇంటిలో 35 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. అదేవిధంగా హనుమకొండ నయీమ నగర్ లోని మారుతి, కల్లెడ, లహరి అపార్ట్మెంట్లలో దొంగలు సుమారు 60 తులాల బంగారం ఎత్తుకెళ్లినట్టు సమాచారం. పూర్తి సమాచారం కోసం పోలీసులు కేసు నమోదు చేసుకొని వివరాలు సేకరిస్తున్నారు.

## నల్లబెల్లం పట్టివేత..

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్నా 1,800 కిలోల నల్ల బెల్లాన్ని మంగళవారం ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు.

# సబ్బండ వర్గాల అభివృద్ధే లక్ష్యం

## ఎమ్మెల్యే రెడ్యానాయక్



**వరంగల్ వాయిస్, మరిపెడ :** సబ్బండ వర్గాల అభివృద్ధే కేసీఆర్ లక్ష్యమని, యాదవుల ఆర్థిక అభివృద్ధి కోసమే గొర్రెల పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని డోర్నకల్ శాసన సభ్యుడు డీఎస్ రెడ్యా నాయక్ అన్నారు. చిన్న గూడూరు మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో తమ స్వగృహంలో మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబుతో కలిసి మరిపెడ మండలం బాలిని ధర్మారం గ్రామానికి చెందిన 24మంది యాదవులకు గొర్రెలను మంజూరు చేస్తూ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. దళిత బంధు, రైతు బీమా, రైతు బంధు, సాగునీరు, ఉచిత కరెంటు, పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆరోగ్య లక్ష్మి, గృహలక్ష్మితో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి ప్రతి ఇంటికి లబ్ధి చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, తనని మళ్లీ ప్రజలు గొప్పగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుగులోతు లక్ పతి, సూరయ్య, యాదగిరి, బాలి, ధర్మారం గ్రామానికి చెందిన యాదవులు, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పర్వతగిరి ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు కోరారు. పర్వతగిరి పోలీసు స్టేషన్ పరిధిలోని నమోదైన కేసులకు సంబంధించిన వారు, వరంగల్ జిల్లా న్యాయ స్థానంలో ఈ నెల 9న జరగబోవు జాతీయ లోక్ అదాలత్ కు రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతో పాటు భూతగాదా కేసులు, చిట్ ఫండ్ కేసులు, రోడ్డు ప్రమాద కేసులు, ఎక్సైజ్ కేసులు, వివాహ, కుటుంబ తగాదాల కేసులు, ట్రాఫిక్ ఈ-చలాన్ కేసులతో పాటు ఇతర రాజీపడదగు కేసులను కక్షిదారులు రాజీమార్గంలో తమ సివిల్, క్రిమినల్ కేసులను సత్వరమే పరిష్కరించుకోవాలన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ కేసులకు సంబంధించిన డ్రంకెన్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ పాల్పడిన కేసులను ఈ లోక్ అదాలత్ ద్వారా వేగంగా పరిష్కరించుకోవచ్చుని, మద్యం సేవించిన వాహనం నడిపిన కేసుల్లో సదరు వాహనదారుడు ఆధార్ కార్డు జిరాక్స్, అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపి కేసుల్లో వాహనదారుడు ఆధార్ కార్డుతో పాటు, మీ సేవలో లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న రశీదు, మైనర్ డ్రైవింగ్ కేసుల్లో ఉన్నవారు జనన ధృవీకరణ పత్రం, పదో తరగతి మెమోలతో కోర్టుకు రావాల్సి ఉంటుందని ఎస్సై తెలియజేశారు.

## నిత్యావసరాల ధరలు తగ్గించాలి



**వరంగల్ వాయిస్, కురవి :** మండలంలోని నేరడ గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నేరడ గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో అధిక ధరలకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. డిజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో కనీసం కూలీల వేతనం రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సీపీఎం గ్రామ కార్యదర్శి జంగం ఉపేందర్, గ్రామ కమిటీ సభ్యులు చెలగొల్ల మల్లయ్య, కొండబత్తుల వెంకన్న, అనంతుల ఉపేందర్ పాల్గొన్నారు.

## పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం



**వరంగల్ వాయిస్, మరిపెడ :** అన్ని వర్గాల పేద ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉందని ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబు అన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ సహకారంతో మంజూరైన ఎస్సీ రుణాల(2018-19) లబ్ధిదారులకు మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, ఎంపీడీవో కేలోతు ధన్సింగ్ తో కలిసి మరిపెడ మండలం తానంచర్ల గ్రామానికి చెందిన కొమ్ము జనార్ధన్, సీత వెంకన్నకు మంజూరైన రూ.35000 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శేషషయనం, బీఆర్ఎస్ నాయకులు లక్పతి, ముఖేష్, నారాయణ, చిరంజీవి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండలంలోని పెంచికలపేట గ్రామానికి చెందిన కందకట్ల మల్లికార్జున్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు ఆర్థిక సహాయం అందజేశారు. మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ జిల్లా కార్యదర్శి సముద్రాల రవి, చేనేత సెల్ కన్వీనర్ కందకట్ల సదానందం, మంగ మల్లికార్జున్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** పరకాల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీ నాయకులు బీఆర్ఎస్ చేరుతున్నారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల వైస్సార్ టీపీ యూత్ ప్రెసిడెంట్ తో పాటు మరికొందరు ఆ పార్టీకి రాజీనామా చేసి గులాబీ గూటికి చేరారు. వారికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ప్రభుత్వం అందించే ప్రభుత్వ పథకాలతో లబ్ధిపొందుతుందన్నారని, పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడి గుండేలో కేసీఆర్ ఉంటారన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి దేశంలోని ప్రజలు హర్షిస్తున్నారని తెలిపారు. గురిజాల అఖిల్(వైస్సార్ టీపీ ఆత్మకూరు మండల యూత్ ప్రెసిడెంట్), గుండెబోయిన సారయ్య, గుండెబోయిన రాజు, ఈర్ల రాజు, బయ్యా సాంబయ్య, మొటం పైడి, వడ్డేపల్లి రాజు, కామని రాజేష్, బయ్యా రాజ్ కుమార్, వీర్ల చంద్రమోహన్, నర్రా సాంబయ్య, ఈగ గోపాల్, పాండవుల కిరణ్, కుంటమల్ల రాజేందర్, తదితరులు బీఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో గురువుల పాత్ర వెలకట్టలేనిది



**వరంగల్ వాయిస్, పరకాల :** గురు పూజోత్సవం, భారత మొదటి ఉప రాష్ట్రపతి డాక్టర్.సర్వేపెల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం మంగళవారం అమరధామంలో బీఆర్ఎస్ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాధాకృష్ణన్ చిత్రపటానికి పలువురు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా బీఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షుడు డాక్టర్.మడికొండ శ్రీను మాట్లాడుతూ ఈ సమాజంలో గురువును మించిన వారు లేరని, సమాజంలో గురువుల పాత్ర వెలకట్టలేనిదని, నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, విద్యార్థుల అభివృద్ధి కోసం టీచర్లు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ విద్యార్థుల, టీచర్స్ సంక్షేమం, అభివృద్ధి కోసం సమర్థవంతమైన కార్యాచరణ అమలు చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అలాగే మథర్ థెరిస్సా వర్ధంతి కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మథర్ థెరిస్సా చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరికలు



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని చౌటుపర్తి గ్రామంలోని ప్రజలు నరేంద్ర మోడీ ప్రజాకర్షిత పథకాలకు భాగస్వాములు కావాలని డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని కోరుతూ పరకాల మాజీ శాసనసభ్యుడు మొలుగూరి భిక్షపతి నాయకత్వంలో బీజేపీలో 50మంది చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వారితో పాటు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు గోదాసి చిన్న, నడికూడ మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గోనెల కోటేశ్వర్, సర్వాపురం ఉపసర్పంచ్ దండు సురేష్, బూత్ అధ్యక్షులు గూడెం పోశాలు , వైద్యుల సమ్మిరెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జి మార్త అనిల్, బీజేపీ నాయకులు దుబాసి వెంకటస్వామి, బీజేవైఎం నాయకులు దివాకర్, సుధీర్, సల్పలా సురేష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి గుత్తేదారుల దౌర్జన్యం

## గ్రామస్తులపై దాడులకు తెగబడుతున్న వైనం



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** మండలంలోని ముస్తాపాపూర్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ధరణి కన్ స్ట్రక్షన్ యాజమాన్యం వారి అనుచరులతో గ్రామస్తులపై దాడులకు తెగబడుతూ దౌర్జన్యానికి దిగుతున్న వైనం మండలంలో చర్చనీయంశంగా మారింది. వివరాల్లోకి వెళితే ప్రభుత్వం రోడ్డు విస్తరణ పనులను మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామం నుంచి కొత్తకొండ వరకు ధరణి కన్ స్ట్రక్షన్ వారికి అప్పగించడం జరిగింది. ఈ క్రమంలో ముస్తాఫాపూర్ గ్రామానికి విస్తరణ పనులతో గ్రామం మొత్తం ముంపుకు గురవుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ పలు సందర్భాలల్లో ఆర్ అండ్ బీ అధికారులకు, ధరణి గుత్తేదారులకు విన్నవించినా ఫలితం లేకుడా పోయింది. ఆర్ అండ్ బీ అధికారుల అండదండలతో గ్రామస్తుల ఆవేదనను పక్కకు నెట్టి తన పనులను తాను దౌర్జన్యంగా చేసుకుంటూ వెళ్తున్నారు. ఇందులో భాగంగానే సైట్ ఇంచార్జి పరుశురాములు గ్రామస్తుల సమక్షంలో బండ బూతులు తిడుతూ దాడికి యత్నించాడని బాధితుడు మాడుగుల జీవన్ తన ఆవేదనను వ్యక్తం చేశాడు.

# బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్

## నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాంగ్రెస్ పార్టీ సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 31వ డివిజన్ లో (న్యూ శాయంపేట్) ఇందిరా గాంధీ బొమ్మ దగ్గర నుంచి ప్రారంభమై గొల్లవాడ, పద్మశాలివాడ, గాంధీ స్ట్రీట్, రైల్వే గేటు, వేల్పుల వాడ, బొడ్రాయి మీదుగా సాగి ఎస్సీ కాలనీ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో శాయంపేటలో ఎస్సీలకు ఇచ్చిన భూమి పట్టాలను లాక్కోవడం జరిగింది. ఇంతవరకు ఏ ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని విమర్శించారు. పాదయాత్ర మధ్యలో సీఐటీయూ నాయకులు కొందరు ఇక్కడ స్థానికంగా ఉన్న వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, ప్రభుత్వ స్థలంలో నిర్మించుకున్న గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గం భూకబ్జాలకు మారు పేరుగా తయారైందంటే అధికార పార్టీ నాయకులు ఏవిధంగా దోచుకుంటున్నారో మనకు అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అన్నేశ్వరపు సురేందర్, డివిజన్ మాజీ అధ్యక్షుడు సత్తు రమేష్, డివిజన్ బీసీ సెల్ నాయకుల కలవచర్ల కృష్ణ, వెల్దండి రమేష్, ఎస్సీ సెల్ నాయకుడు పి.ప్రశాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిండి రమేష్, మహిళా అధ్యక్షురాలు ఏ.రమణి, నాయకులు బి.మురళి, గంద్రాతి యాదగిరి, వేల్పుల మహేష్, గాడిపల్లి మహేష్, నర్మెట్ట రాజు, ప్రవీణ్, రాజేష్, జిల్లా నాయకులు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, మైనారిటీ అధ్యక్షుడు మిర్జా అజీజుల్లా బేగ్, కూర వెంకట్, గుంటి స్వప్న, రహీమున్నిసా బేగం, నల్ల సత్యనారాయణ, ఇప్పా శ్రీకాంత్, ఎంఏ.బాఖి, తాళ్లపల్లి సుధాకర్, ఓరుగంటి పూర్ణ, నాగపురి దయాకర్, జి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## గాండ్ల సునీల్ కుమార్ సంస్మరణ సభ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దేశాయిపేట రోడ్డులోని గాండ్ల సునీల్ కుమార్ సంస్మరణ సభ వారి ఇంటిలో తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గత మాసం 26న సునీల్ కుమార్ క్యాన్సర్ తో బాధపడుతూ మరణించగా, అదే రోజు అసోసియేషన్ ఆధ్వర్యంలో నేత్ర సేకరణ చేశారు. మంగళవారం కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందన పత్రం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. బంధుమిత్రులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. మరణానంతరం ఎనిమిది గంటల లోపు నేత్రదానం చేస్తే ఇద్దరు అంధులకు చూపునిచ్చిన వారు అవుతారని తెలిపారు. అంతేకాకుండా నేత్ర వైద్య విద్యకు తోడ్పడుతుందని అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి అన్నారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా వచ్చిన బంధు మిత్రులందరికీ నేత్ర, అవయవ, శరీర దానంపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు డి.రాజమౌళి, సలహాదారు డాక్టర్ రాజేంద్రప్రసాద్, బంధుమిత్రులు, కొరివి ధర్మారెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సాకు జంగా ఘన నివాళి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మదర్ థెరిస్సా వర్ధంతి సందర్భంగా వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆమె విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మదర్ థెరిస్సా పేదలకు చేసిన సేవలను స్మరించారు. 45సంవత్సరాల పాటు మిషనరీస్ ఆఫ్ ఛారిటీని భారత దేశంలో, ప్రపంచంలోని ఇతర దేశాలలో వ్యాపించేలా మార్గదర్శకత్వం వహిస్తూ, పేదలకు, రోగగ్రస్తులకూ, అనాథలకూ, మరణశయ్యపై ఉన్నవారికీ పరిచర్యలు చేసిందని జంగా రాఘవరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలి, 47వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్, బిల్లా రవీందర్, ఎర్రి రవీందర్ రెడ్డి, వల్లపు యాదగిరి, రాజిరెడ్డి, సురేందర్, కాసర్ల నగేష్, సత్యవరం మధుకర్, అర్చన, ప్రగతి, యాసీన్, క్రాంతి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాజీపేట సోమిడిలోని తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణ తో హాజరయ్యారు. ఈ సందర్భంగా తాళ్ల పద్మావతి విద్యా సంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం మాట్లాడుతూ విద్యార్థులలో మన సంస్కృతి, సంప్రదాయాల మీద అవగాహన పెంపొందించటానికి అవసరమైన అన్ని కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు గోపిక కృష్ణుడిని ఊయలలో ఊరేగిస్తూ పాటలు ఆలపించారు. కృష్ణుడి పాటలకు నృత్యాలు చేసి ఉట్టి కొట్టే ఆటను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల పద్మావతి విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ, చైతన్య, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేలు, పాఠశాల ప్రిన్సిపాల్ అఫ్జలున్నీసా, సతీష్, మహేందర్ రెడ్డి, భాగ్య లక్ష్మి, రాకేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి దిశగా దూసుకుపోతున్న 6వ డివిజన్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశానుసారం మంగళవారం 6వ డివిజన్ బొక్కలగడ్డలోని రెండు కాలనీలలో రూ.35లక్షలతో జరుగుతున్న సీసీ రోడ్డు, డ్రైన్ పనులను స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. డివిజన్ అధ్యక్షుడు మడిపెల్లి సుమన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బజ్జూరి అజయ్, కుమార్, రాజేందర్, గౌస్, అజాజ్, ఉమర్, అహ్మద్, నిస్సార్, పద్మ, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కాలనీకమిటీల సభ్యులు, కాలనీవాసులు, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

## గొర్రెల యూనిట్లు పంపిణీ



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని నర్సక్క పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ తిప్పర్తి సాంబశివ రెడ్డి ఆధ్వర్యంలో యాదవులకు 12 యూనిట్లు గొర్రెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నాగుల ధర్మారావు, నడికూడ మండలం రైతు విభాగం ప్రధాన కార్యదర్శి పాడి చంద్రా రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్, యాదవ సంఘం అధ్యక్షుడు మల్లేష్, జుంకా జువ్వ తిరుపతి యాదవ్, బాసిక నాగరాజు, సాంబయ్య, పోతబోయిన తిరుపతి యాదవ్, కృష్ణాకర్, సింగబోయిన బొంద్యాలు, ఆవుల తిరుపతి యాదవ్, యూనిట్ యాదవ సంఘం సభ్యులు గొర్రెలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో మొట్టమొదట ప్రవేశపెట్టిన స్కీం యాదవులకు గొర్రెల పంపిణీ అన్నారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటూ యాదవులను అభివృద్ధిలో ముందు వరుసలో జీవనోపాధి కల్పించడం జరిగిందన్నారు. కాబట్టి యాదవులందరూ మన ప్రభుత్వానికి ఎల్లవేళలా సాయం సహకారాలు అందించాలని కోరారు. గ్రామంలో యాదవులకు 140యూనిట్లకు గాను ఇప్పటివరకు 90యూనిట్ల వరకు పంపిణీ చేసి మండలంలో నర్సక్కపల్లి ముందు వరుసలలో ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి యాదవులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మెడికల్ కాలేజీనీ పరిశీలించిన కలెక్టర్



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** నూతన కలెక్టరేట్ , నూతన మెడికల్ కాలేజ్ లను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పరిశీలించి జరుగుతున్న పనులపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. భూపాలపల్లిలోని మెడికల్ కళాశాలలో కొత్త అడ్మిషన్లు ప్రారంభమైనందున వరంగల్ నుంచి సుదీక్ష అనే మెడికల్ విద్యార్థినికి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అడ్మిషన్ పత్రం అందజేసి స్వాగతం పలికారు . అనంతరం విద్యార్థిని తల్లిదండ్రులతో కలెక్టర్ మాట్లాడారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజు దేవ్ డే, మెడికల్ కాలేజ్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు భరోసా సీఎం సహాయ నిధి



**వరంగల్ వాయిస్, పరకాల :** అనారోగ్యంతో బాధపడుతున్న వ్యాధి బాధితులకు భరోసాగా సీఎం సహాయనిధి నిలిచిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం లింగమడుగుపల్లి గ్రామానికి చెందిన జే.జనీత్ కు రూ.4లక్షల ఎల్వోసీ లెటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్కతాల్ల రవీందర్, వేముల నవీన్ పాల్గొన్నారు.

## కాళేశ్వరం దేవాలయ పాలకమండలి సమీక్ష సమావేశం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల పరిధిలోని కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానం నూతన ధ్వజస్తంభం ప్రతిష్టాపన ఈనెల 13న ఉన్నందున చేపట్ట వలసిన కార్యక్రమాల గురించి ఆలయ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు ఆలయ అధికారులు, సిబ్బంది, అర్చకులు, పాలకమండలి సభ్యులతో కలిసి మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మహేష్, ధర్మకర్తలు కలికోట దేవేందర్, అడుప సమ్మయ్య, కామిడీ రాంరెడ్డి, అర్చకులు నాగేష్ శర్మ, కృష్ణమూర్తి శర్మ పాల్గొన్నారు.

# ఘనంగా గురు పూజోత్సవ వేడుకలు

**అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సత్కారం**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తల్లిదండ్రులు జన్మనిస్తే.. గురువులు జీవితాన్నిస్తారని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. గురు పూజోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ భీమారంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి ఎమ్మెల్యే పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాఫ్యాయులను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో గురువుల పాత్ర ఉన్నతమైనదని, గురువులపై ప్రతి విద్యార్థి అంకితభావంతో ఉండాలని సూచించారు. చదువు చెప్పే వారు మాత్రమే గురువులు కాదని, సన్మార్గంలో నడిపించే ప్రతిఒక్కరూ గురువులేనన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని అన్నారు. విద్యార్థులు సమాజంలో ఉన్నతస్థాయిలో రాణించడానికి తల్లిదండ్రుల కృషి ఎంత ఉంటుందో గురువుల కృషి కూడా అంతే ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, డివిజన్ నాయకులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో..



**వరంగల్ వాయిస్, కాటారం :** మండల కేంద్రంలో కాటారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్ ఆధ్వర్యంలో జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో, మండలంలోని ప్రతి గ్రామంలోని పాఠశాలలలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, ఎంపీటీసీ జాడి మహేశ్వరి, టౌన్ ప్రెసిడెంట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుటుంబం రమేష్ రెడ్డి, చీమల వెంకటస్వామి, కొట్టే శ్రీహరి, చీమల రాజు, కొట్టే ప్రభాకర్, చారి, రమేష్, కొట్టే జనార్ధన్, కుమ్మరి అశోక్, గంట రాజబాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు బొడ్డు శేఖర్, కాసగోని శశికుమార్, జాడి రాజేష్, రూపేష్, బషీర్, గోనె మహేష్, కుమ్మరి రమేష్, రవి, చిరంజీవి, కిషోర్, బొడిగ శ్రీకాంత్, మహేందర్ యాదవ్, అడువాల అంజి, తదితరులు పాల్గొన్నరు.

## ఉపాధ్యాయులకు సన్మానం..

మంథని ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి, దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంగళవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దామరకుంటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దామరకుంట సర్పంచ్ బాసాని రఘువీర్, ఉప సర్పంచ్ ఆకుల చంద్రశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల పున్నం చందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎనగంటి తిరుపతి, గుర్రెడ్డి సాయి, జిల్లెల్ల శంకర్, జిల్లెల్ల సాగర్, కనుకుంట్ల సుదర్శన్, ఎనగంటి రాజు, సీనియర్ నాయకులు రాజ నరసయ్య, బంధం బాల్ రెడ్డి, మొగిలి లచ్చయ్య పాల్గొన్నారు.

## న్యూ లయోలా హైస్కూల్‌లో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం న్యూలయోలా హైస్కూల్ కుమార్ పల్లిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఏఈ దొడ్డిపాటి హరికుమార్, కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరూ కలిసి సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ దేశ రాష్ట్రపతిగా వివిధ యూనివర్సిటీలకు వైస్ ఛాన్స్ లర్ గా చేసినటువంటి సేవలకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఆయన పుట్టినరోజుని గురుపూజోత్సవంగా జరుపుకుంటామని పిల్లలకు వివరించారు. అందరూ కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ పదో తరగతి విద్యార్థులు సెల్ఫ్ గవర్నమెంట్ డే సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు విద్యాబోధన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్లు వాజిద్, చంద్రశేఖర్, సౌజన్య, నాగలక్ష్మి, మాధవి, అమ్రిన్, గౌసియా, ప్రసన్న, శిరీష, స్వప్న, స్వప్న రాణి, నవ్య పాల్గొన్నారు.

# సరస్వతీ నిలయంగా తెలంగాణ

## కార్పొరేటర్ మునిగాల సరోజన



**వరంగల్ వాయిస్, కాజీపేట :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ పరిధిలోని మడికొండ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని డివిజన్ స్థాయి గురు పూజోత్సవాన్ని నిర్వహించారు. ప్రధాన ఉపాధ్యాయురాలు సంధ్యారాణిని ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్ సరోజన మాట్లాడుతూ సరస్వతీ నిలయం తెలంగాణ అని అన్నారు. తల్లిదండ్రులు పుట్టుకను ఇస్తే, గురువులు లోకాన్ని చూపిస్తారు, తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు విద్యారంగంలో ఎంతో ముందున్నదన్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని విద్యారంగంలో అనేక మార్పులు తీసుకుని వచ్చి నాణ్యమైన విద్యను బడుగు, బలహీనవర్గాలకు ఉచితంగా అందేలా చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యంతో అన్నం పెడుతున్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలు పెట్టి ఉత్తమ విద్యను అందిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి చదవాలి, ప్రయోజకుడు కావాలనేది సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బొల్లికొండ వినోద్ కుమార్, మెట్టుగుట్ట ఆలయ చైర్మన్ దువ్వ నవీన్ ,పట్టణ శాఖ అధ్యక్షుడు వల్లెపు ఉపేందర్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ నర్మేటి భిక్షపతి గాండ్ల, డివిజన్ ఉపాధ్యక్షులు కొలిపాక కుమార్ బాబు, బరిగల క్రిష్ణమూర్తి, బీసీ సెల్ అధ్యక్షుడు పల్లపు కుమార్ రాజ్, పట్టణ శాఖ కార్యదర్శి తూర్పాటి అబ్బ సాయిలు, సీనియర్ నాయకులు వస్కుల దేవేందర్, రాసమల్ల వెంకటస్వామి, వస్కుల అయిలయ్య , రాసమల్ల రాజు, పార్టీ శ్రేణులు ఆరూరి తిరుపతి,డిష్ ప్రభాకర్, నర్ర రమేష్ , వస్కుల రమేష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాగమోహన రావుకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**వరంగల్ వాయిస్, మరిపెడ :** జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి మరిపెడ మోడల్ స్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు నాగమోహనరావు యెలిశాల ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నేడు మహబూబాబాద్ ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మోడల్ స్కూల్ లో తెలుగుఉపాధ్యాయుడిగా పని చేస్తూ, పదో తరగతిలో తెలుగు సబ్జెక్టులో ప్రతి సంవత్సరం 100 శాతం ఫలితాలతో పాటు అత్యధికంగా 10జీపీఏ సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. కరోనా కాలంలో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా పాఠ్యాంశాలను రంగుల చిత్రాలతో వీడియోలు రూపొందించి, వాట్సాప్ గ్రూపుల ద్వారా అందించారు. కవితా రచనలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి చేత కవితలు రాయించటమే కాకుండా స్వీయ సంపాదకత్వంలో 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు రచించిన కవితలకు చైతన్య దీపాలు పేరుతో పుస్తకరూపం కల్పించారు. వచన కవిత్వంతో పాటు సాహిత్యంలో వివిధ ప్రక్రియలను రచిస్తూ, తానే రెండు నూతన ప్రక్రియలు “సమ్మోహనాలు’, “పెన్ కౌంటర్’ లను రూపొందించారు. వందలాది వర్ధమాన ప్రవర్ధమాన కవులు, కవయిత్రులు రచించిన అమూల్యమైన 100కు పైగా పుస్తకాలను సేకరించి, తాను పని చేస్తున్న పాఠశాల గ్రంథాలయానికి అందజేశారు. విద్యారంగంలోనూ, సాహిత్యరంగంలోను వీరి కృషిని గుర్తిస్తూ, డా.బీఆర్ అంబేద్కర్ స్మారక జాతీయ పురస్కారం, డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక జాతీయ పురస్కారాలను “పుడమి సాహితీ వేదిక’ నల్గొండ వారు అందించారు. వీరి సేవలను కొనియాడుతూ పాఠశాల ప్రిన్సిపాల్ ఎలియట్ ప్రేమ్ కుమార్ మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.

## నిగ్గుల శ్రీదేవికి సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత సాఫల్య పురస్కారం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని నార్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న నిగ్గుల శ్రీదేవికి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత సాఫల్య పురస్కారం-2023 అందుకున్నారు. అంతర్జాతీయ గుర్తింపు పొందిన మనం ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ చక్రవర్తి ఆన్ లైన్ లో ఈ అవార్డును పంపించారు. ప్రస్తుతం నిగ్గుల శ్రీదేవి చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో వర్క్ అడ్జస్ట్మెంట్ పై పనిచేస్తూ ఉంది. ఈ అవార్డును చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ చేతుల మీదుగా ఉపాధ్యాయ దినోత్సవం రోజు ఆమె అందుకున్నారు. ఈ సందర్భంగా నిగ్గుల శ్రీదేవి మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భముగా మండల విద్యాశాఖ అధికారిని రమాదేవి, నార్లపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్, చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, బాబురావు, పరశువేణి జ్యోతి, ఐఆర్పి రమేష్, అంగన్వాడీ టీచర్ భీముడి లక్ష్మి, పీఆర్ టీయూ మండల శాఖ అధ్యక్షుడు గౌరిశెట్టి శ్రీధర్, జిల్లా శాఖ అధ్యక్షుడు మండల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, గ్రామ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ నందికొండ సుగుణ, ఎస్ఎంసీ చైర్మన్ అమ్మ హారిక అభినందించారు.

## శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల ఉర్సు వరంగల్ లో గురు పూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాలక వర్గ అధ్యక్షుడు, స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి పాల్గొని ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత మాజీ రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని గురు పూజోత్సవంగా జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు. అన్ని వృత్తుల్లో కెల్లా గౌరవ ప్రదమైన ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగడం ఒక అదృష్టంగా భావించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చిట్యాల సోమశేఖర్, పాలకవర్గ సభ్యులు అన్న నాగేశ్వర్ రావు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎగిరే గాలిపటం విద్యార్థి అయితే.. ఆధారమైన దారం గురువు

**వరంగల్ వాయిస్, కాజీపేట :** మడికొండ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మడికొండ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జయరాజు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ ఎగిరే గాలిపటం విద్యార్థి అయితే.. దాని ఆధారమైన దారం గురువు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మడికొండ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# 9న హనుమకొండకు కేటీఆర్ రాక

## జంక్షన్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి
## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
## చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ పరిధిలోని పలు జంక్షన్లు, రాత్రి వేళలో రోడ్లపై నిద్రించే వారి కోసం పునరావస కేంద్రాలను నిర్మించేందుకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత చారిత్రక నగరంలో పట్టణాన్ని, నగరాన్ని సుందరీకరణ చేయడానికి వెడల్పైన రోడ్డు, పచ్చదనం పరిశుభ్రత ఉట్టిపడేలా ఉద్యానవనాలు ఏర్పాటు చేయడంతో పాటు ఒక్కొక్క జంక్షన్ లో ఒక్కొక్క థీమ్ తో అభివృద్ధి కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మూడు కోట్ల రూపాయలు తో 19జంక్షన్లను అభివృద్ధి పరచడానికి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనేక వర్గాలకు అన్ని రకాలుగా సదుపాయాలు కల్పించడానికి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో, సీఎం కేసీఆర్ నాయకత్వంలో పలు కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 9న ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా కాళోజీ కళాక్షేత్రం కూడా ప్రారంభించనున్నామని తెలిపారు. 90శాతం పనులు పూర్తయ్యాయని, ఇంకా 10శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని, 9 లోపు అన్ని కార్యక్రమాలు పూర్తయితాయనే ధీమా వ్యక్తం చేశారు. 9న ఐటీ పురపాలక పరిశ్రమల అభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ రానున్నారని తెలిపారు. కాళోజి కళా క్షేత్రంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఓఎస్ డీ కృష్ణ , కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మునిసిపల్ డీఈ సంతోష్, ఈఈ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఐసీటీసీని పరిశీలించిన టీ సాక్స్ డిప్యూటీ డైరెక్టర్



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో గల సమీకృత సలహా పరీక్ష కేంద్రం (ఐసీటీసీ)ని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి డిప్యూటీ డైరెక్టర్ (ఐఈసీ) జి.నర్సింహారెడ్డి మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట కరీంనగర్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.సురేందర్ రెడ్డి, సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ గంట చంద్రశేఖర్, ఐసీటీసీ కౌన్సిలర్ గాదె రమేష్, ల్యాబ్ టెక్నీషియన్లు తెర్లుమద్ది శ్రీనివాస్, అన్నపూర్ణలు ఉన్నారు. సెప్టెంబర్ నుంచి ఫిబ్రవరి 2024వరకు సంపూర్ణ సురక్ష హెచ్ఐవి ఎయిడ్స్ అవేర్నెస్ క్యాంపెయిన్ స్టేజ్ 2 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా డీడీ నరసింహారెడ్డి సూచించారు. పరీక్షలను పెంచాలని, పాజిటివ్ వ్యక్తులను గుర్తించాలని, వారిని, వారికి గల లింకు సిస్టంను మందులు వాడే విధంగా లింకేజీ చేయాలని సూచించారు. తెలంగాణ, మహారాష్ట్ర, చత్తీస్ గఢ్ రాష్ట్రాలకు సరిహద్దుల్లో గల మహాదేవపూర్ ఐసీటీసీ పరిధిలోగల హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తులను లింకేజీ చేయడంలో సంతృప్తికరంగా ఉందని డిప్యూటీ డైరెక్టర్ నరసింహ రెడ్డి అన్నారు. పాజిటివ్ గల ప్రాంతాలను గుర్తించి వారి సమూహాలకు మళ్లీ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలను మరింతగా పెంచాలని సూచించారు. హెచ్ఐవీ, టీబీ, సుఖ వ్యాధులకు సంబంధించిన వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. రానున్న రోజుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో హెచ్ఐవీ పరీక్షలను పెంపు చేయాలని సూచించారు. 1097 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి మరింత సమాచారాన్ని కూడా పొందవచ్చని సూచించారు.

# డివిజన్ సుందరీకరణకు ముమ్మర చర్యలు

## కార్పొరేటర్ అభినవ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని 60వ డివిజన్ పరిధిలోని పలు జంక్షన్లను సుందరీకరణ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని స్థానిక కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ అన్నారు. అందులో భాగంగానే పలు కూడళ్లను మంగళవారం వరంగల్ నగరానికి ప్రత్యేక అధికారిగా ఉన్నటువంటి కృష్ణ, ఎస్.ఈ పీవీ కృష్ణ, పలువురు మున్సిపల్ అధికారులతో కలిసి సందర్శించి ఆయా కూడళ్ల అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా అభినవ్ భాస్కర్ వారి దృష్టికి పలు సూచనలు తీసుకువచ్చారు. అతి త్వరలోనే సుందరీకరణ పనులు చేపట్టాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈ.ఈ రాజయ్య, డీఈ సంతోష్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు రాంరాజ్, ముఖ్య నాయకులు సతీష్, నరేష్ యూత్ నాయకులు విపుల్, మణికంఠ, రాకేష్ పాల్గొన్నారు.

# ఆర్టీసీలో మహిళలకు ప్రత్యేక గుర్తింపు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ ఆదేశానుసారం ఆగస్టు 30,31 తేదీలలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించిన మహిళా ప్రయాణికుల కోసం టీఎస్ ఆర్టీసీ ఏర్పాటు చేసిన లక్కీ డ్రా మంగళవారం వరంగల్ రీజినల్ మేనేజర్ ఆఫీసులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కె.మధురిమ, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, ముఖ్య అతిథిగా విచ్చేసి లక్కీ డ్ లో ముగ్గురు విజేతలను ఎంపిక చేశారు. ఈ లక్కీ డ్రాలో మొదటి బహుమతి పి.శ్వేత, హనుమకొండకు రూ.25,000, రెండో బహుమతి చిర్రా ఉమారాణి, జనగాం రూ.15000, మూడో బహుమతి ధారావత్ కమల, హనుమకొండ రూ. 10000 గెలుపొందారు. ఈ సందర్భంగా కె.మధురిమ మాట్లాడుతూ మహిళా ప్రయాణికులు తమ ప్రయాణానికి టీఎస్ ఆర్టీసీ బస్సునే మొదటి ప్రాధాన్యంగా ఎంచుకుంటారని, ఆర్టీసీ బస్సుల్లోని "మహిళలను గౌరవిద్దాం. వారికి కేటాయించిన సీట్లలో వారినే కూర్చోనిద్దాం" వంటి సూచనలు ఆర్టీసీ మహిళలను గౌరవించే తీరుకు ప్రతీకలని, ఆర్టీసీలో మహిళా కండక్టర్లను నియమించడం ద్వారా ఆర్టీసీ మహిళలకు ఒక ప్రతి ఒక ప్రత్యేక గుర్తింపునిచ్చిందని తెలిపారు. అలాంటి ఆర్టీసీ మహిళల కోసం నిర్వహించిన ఈ లక్కీ డ్రా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందదాయకమని అన్నారు. ఈ లక్కీ డ్రా విజేతలు ముగ్గురు ఈ నెల 8న ఎంజీబీఎస్ బస్టాండ్, హైదరాబాద్ ప్రాంగణంలో నిర్వహించే బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో వారికి నగదు బహుమతి ఇచ్చి ఘనంగా సత్కరించడం జరుగుతుందని, వారికి బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమానికి హాజరైందుకు ఉచిత ప్రయాణ సౌకర్యం కలస్తామని తెలియజేశారు. వరంగల్ రీజియన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్లు కేషరాజు భానుకిరణ్, జి.మాధవరావు, అక్కౌంట్స్ ఆఫీసర్ ఆర్.లావణ్య, పర్సనల్ ఆఫీసర్ డి.శ్రీహరి, వరంగల్-1డిపో మేనేజర్ శ్రీ వెంకటేశం, హనుమకొండ డిపో మేనేజర్ బి.ధరం సింగ్, వరంగల్-2 డిపో మేనేజర్ జి.సురేష్, సూపర్ వైజర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికలు ప్రజాస్వామిక వ్యవస్థకు ప్రమాదకరం

## మద్దికాయల అశోక్ ఓంకార్




**వరంగల్ వాయిస్, వరంగల్ :** దేశంలో జమిలి ఎన్నికలు తీసుకువచ్చి ప్రజాస్వామిక వ్యవస్థ స్థానంలో నియంతృత్వ పాశవిక వ్యవస్థను తీసుకురావాలని కేంద్రంలోని నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తొందని ఎంసీపీఐ(యూ) జాతీయ కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ ఆరోపించారు. జమిలి ఎన్నికల విధానాన్ని బీఆర్ ఎస్ ప్రభుత్వం బలపరచడం హేయమైన నిర్ణయమని, పోరాడి సాధించుకున్న తెలంగాణ హక్కులు స్వేచ్ఛ, రాష్ట్ర హక్కులు హరించే కుట్రకు దాసోహం అవటం సిగ్గు చేటని అన్నారు. మంగళవారం ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం కామ్రేడ్ మంద రవి అధ్యక్షతన ఓంకార్ భవన్ హైదరాబాదు బాగ్ లింగం పల్లిలో జరిగింది. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకు బీజేపీ తన నియంతృత్వ విధానాల ద్వారా ప్రజా వ్యతిరేక నిర్ణయాలు చేసి అభాసు పాలు అవుతున్నది. ఆ అప్రతిష్ట నుంచి బయటకు రావడానికి ప్రజా ఎజెండా కాకుండా మనువాద, కార్పొరేట్ ఎజెండా అమలు చేస్తున్నదని మండిపడ్డారు. దీనికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలు, వామపక్ష, సెక్యులర్, ప్రజాస్వామిక శక్తులు సంఘటితం కావాలని విజ్ఞప్తి చేశారు. బూర్జువా కార్పొరేట్ పార్టీలకు ప్రత్యామ్నాయం వామపక్ష కమ్యూనిస్టు పార్టీలు ఏర్పడాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం లో రానున్న ఎన్నికల్లో ఎంసీపీఐ(యూ)పార్టీ బహుజన లెఫ్ట్ ఫ్రంట్, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ లతో కలిసి పోటీ చేస్తుందని, ఎంఎల్ పార్టీలు, సీపీఐ, సీపీఎంలు కూడా ఈ ఎన్నికల్లో కలిసి పోటీ చేయటం మంచిదని అందుకు సీపీఐ, సీపీఎంలకు ఎంసీపీఐ(యూ) తెలంగాణ రాష్ట్ర కమిటీ కలిసి రావాలని లేఖలు రాసిందని తెలిపారు. సీపీఐ, సీపీఎంలు ఇప్పటి వరకు స్పందించ లేదని ఎంసీపీఐ(యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. సాయుధ తెలంగాణ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిన ఈ గడ్డలో ఎర్రజెండా ఔన్నత్యాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాల్సిన కర్తవ్యం తెలంగాణ గడ్డపై ఉన్న అన్ని కమ్యూనిస్టు ఎర్రజెండా పార్టీలపై ఉన్నదని తెలిపారు. ఇప్పటికైనా ప్రజా ఉద్యమం కోసం, ఎన్నికల కోసం కలిసి పని చేద్దామని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం నిర్ణయం అని తెలిపారు. ఈ సమావేశంలో ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, వనం సుధాకర్, కుంభం సుకన్య, వరికుప్పల వెంకన్న, వడ్తియ తుకారాం నాయక్, వసుకుల మట్టయ్య, గోనె కుమారస్వామి, పెద్దారపు రమేష్, ఎన్ రెడ్డి హంసారెడ్డి, నజీర్ పాల్గొన్నారు.


## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**వరంగల్ వాయిస్, ములుగు :** కన్నాయిగూడెం మండలం గుర్రేవుల గ్రామ సర్పంచ్ పూజారి లలిత శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ పూజారి వెంకన్న జాతీయ కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని సర్పంచ్ పూజారి లలిత శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ వెంకన్న ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు ఎండీ అప్సర్ పాషా, కన్నాయిగూడెం మండల ఇంచార్జి జాడి రాంబాబు, మండల యూత్ నాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ సినిమా
మంగళవారం 05, సెప్టెంబర్ 2023


# నాని @ 15



## ఇండస్ట్రీకి వచ్చి పదిహేనేళ్లు

ఎంచుకున్న పాత్రకు పూర్తి స్థాయిలో న్యాయం చేసే స్టార్స్ లో నాని ఒకరు. అష్టాచమ్మ సినిమాతో హీరోగా తన కెరీర్ మొదలు పెట్టినా అసలు అతను పరిశ్రమలోకి వచ్చిన నాని మొదట అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేశారు. అలా అసిస్టెంట్‌గా చేస్తున్న టైంలో ఇంద్రగంటి మోహనకృష్ణ నానిని హీరోగా పరిచయం చేశారు. మెయిన్ గోల్ హీరోయినే అయినా వచ్చిన ఛాన్స్ వదలకూడదు అన్నట్టుగా దర్శకత్వ శాఖలో పని చేశాడు నాని. అలా అసిస్టెంట్ డైరెక్టర్ గా మొదలు పెట్టి హీరోగా మారిన నాని అష్టాచమ్మా నుంచి కెరీర్ గ్రాఫ్ పెంచుకుంటూ సక్సెస్ ఫుల్ గా 15 ఏళ్లు పూర్తి చేసుకున్నాడు. తెర మీద నానిని చూడగానే మన పక్కింటి కుర్రాడిలా అనిపిస్తాడు. అదే అతనికి ప్లస్ పాయింట్. ఇక ఎలాంటి పాత్ర ఇచ్చినా సరే పర్ఫెక్ట్ గా సూట్ అవుతాడు. అందుకే అతని సినిమాలు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యేలా చేశాయి. తన సహజ నటనకు న్యాచురల్ స్టార్ అన్న ట్యాగ్ లైన్ ని కూడా వచ్చేలా చేసింది. అష్టాచమ్మా నుంచి మొదలైన నాని సినీ జర్నీ ఈ మార్చిలో వచ్చిన దసరా వరకు కెరీర్ లో ఒక్కో మెట్టు ఎక్కుతూ వచ్చాడు. ముఖ్యంగా దసరాతో తన వల్ల కాదని అనుకున్న మాస్ ఫీట్ కూడా సూపర్ హిట్ కొట్టి సత్తా చాటాడు నాని. ప్రతి సినిమాకు తన పరంగా 100కి 100 శాతం కష్టపడి పనిచేసిన నాని హిట్ అయిన సినిమాను ప్రోత్సాహంగా తీసుకుని ఫెయిల్ అయిన సినిమాతో పాఠాలు నేర్చుకుని కెరీర్ కొనసాగిస్తూ వచ్చాడు. ముఖ్యంగా ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చిన నాని న్యాచురల్ స్టార్ గా 15 ఏళ్లు సక్సెస్ ఫుల్ కెరీర్ కొనసాగించడంలో అతని ప్రతిభ ఏంటన్నది చెప్పొచ్చు. నాని సినిమాలకు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఉంటుంది. నాని సినిమా కచ్చితంగా బాగుంటుంది అని నమ్మే ఆడియన్స్ అతని సినిమాలన్నీ రెగ్యులర్ గా చూస్తుంటారు. నాని చేసిన 29 సినిమాల్లో నాని కొత్త వారితో చేసిన సినిమాలే ఎక్కువ. తన కెరీర్లో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న దసరా సినిమాతో కూడా శ్రీకాంత్ ఓదెల అనే దర్శకుడిని పరిచయం చేశాడు నాని. టాలెంట్ ఉన్న వారిని ప్రోత్సహిస్తూ నాని అలా కూడా తన మంచి మనసు చాటుకుంటున్నాడు. సినీ పరిశ్రమలో 15 ఏళ్లు పూర్తి చేసుకున్న నానికి శుభాకాంక్షలు తెలిపారు.



# 20 ఏళ్ల తరవాత ..

## గోల్డెన్ ఆఫర్ అంటూ కామెంట్స్

నటి స్నేహకు గోల్డెన్ ఆఫర్ దక్కిందని కోలీవుడ్ కోడై కూస్తోంది. 20 ఏళ్ల తర్వాత విజయ్‌తో జోడీ కట్టబోతోందని తమిళ మీడియా ప్రచారం చేస్తోంది. తాజాగా 'లియో' చిత్రం షూటింగ్ పూర్తి చేసుకున్న విజయ్ తన 68వ చిత్రం ప్రారంభించడానికి రెడీ అవుతున్నారు. వెంకట ప్రభు ఈ చిత్రానికి దర్శకుడు. ఇందులో విజయ్ తండ్రీ కొడుకులుగా డ్యూయల్ రోల్ చేయబోతున్నట్లు సమాచారం. కొడుకు పాత్రకు జోడీగా ప్రియాంక మోహన్‌ను ఎంపిక చేశారు. తండ్రి పాత్రకు విజయ్ సరసన హీరోయిన్ గురించి ఇప్పుడు వేట మొదలైంది. తొలుత ఈ పాత్రకు సూర్య భార్య జ్యోతికను అనుకున్నట్లు ప్రచారం జరిగింది. తర్వాత ఆమె అంగీకరించలేదని తెలిసింది. సిమ్రన్‌ను ప్రయత్నించారు. ఆమె కూడా వర్కవుట్ కాలేదు. దాంతో తాజాగా స్నేహ పేరు ప్రచారంలోకి వచ్చింది. విజయ్, స్నేహ కలిసి 20 ఏళ్ల క్రితం ' వశీకర' చిత్రంలో నటించారు. మళ్లీ ఇన్నేళ్లకు విజయ్‌తో జత కట్టే అవకాశం వచ్చిందని గాసిప్పులొస్తున్నాయి. ప్రస్తుతం స్నేహ, తెలుగు, తమిళ బాషల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్ నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలనే ఎంచుకుంటుంది. మరి ఈ చిత్రంలో ఓల్డ్ విజయ్‌కు భార్య అంగీకరిస్తుందా? లేదా అన్నది తెలియాల్సి ఉంది. కోలీవుడ్ సమాచారం మేరకు స్నేహ అంగీకరించిందనే చెబుతున్నారు. అయితే అధికారికంగా ప్రకటించలేదు. ప్రస్తుతం ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ పనులు లండన్‌లో జరుగుతున్నాయి. త్వరలోనే ఈ చిత్రం సెట్స్ మీదకు వెళ్లనుంది. సిద్ధమవుతున్నారు. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మించడానికి సన్నాహాలు చేస్తుంది. యువన్ శంకర్ రాజా స్వరకర్త.



# అనుష్కతో పనిచేయడం అదృష్టం



నవీన్ పోలిశెట్టి కథానాయకుడిగా అనుష్క కథానాయికగా నటించిన చిత్రం 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి'. పి.మహేష్‌బాబు దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మించింది. ఈ నెల 7న విడుదల కానుందీ సినిమా. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతిరత్నాలు సక్సెస్‌ని ముందే ఊహించాం. అయితే అంత భారీ విజయం సాధిస్తుందని ఏమాత్రం అనుకోలేదు. దీంతో ఆ తర్వాత ఎంచుకునే కథ ప్రేక్షకుల అంచనాలకు మించేలా ఉండాలన్న బాధ్యత నాపై పడింది. కృష్ణాష్టమి రోజు విడుదల కానున్న ఈ చిత్రం కృష్ణుడు ఎలా అల్లరి చేస్తాడో.. మా చిత్రం కూడా అంతే అల్లరిగా ఉంటుంది. నా దృష్టిలో కథే సినిమాకు నిజమైన హీరో. మంచి స్క్రీన్‌ప్లే, వినోదం.. ప్రేక్షకుల్ని ఆకర్షించే కొత్త అంశం.. ప్రస్తుతం తెలుగు సినిమా లెక్క మొత్తం మారిపోయింది. దానికి తెలుగు ప్రేక్షకులు సినిమాపై చూపించే ప్రేమే కారణం. కథ బాగుండి.. అందులో నా పాత్ర వైవిధ్యభరితంగా ఉంటే మరో స్టార్‌తో కలిసి చేయడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదని నవీన్ పోలిశెట్టి



# అధిక ధరలు, నిరుద్యోగంపై శంఖారావం

## సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో
## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై ఆందోళన




**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** అధిక ధరలు, నిరుద్యోగంపై సీపీఎం శంఖారావం పూరించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళన వ్యక్తం చేసింది. పెరిగిన ధరలు, నిరుద్యోగం, ఉపాధి పరిశ్రమల ప్రైవేటీకరణను నిరసిస్తూ సీపీఎం కరీమాబాద్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కరీమాబాద్ భారతీయ స్టేట్ బ్యాంక్ సమీపంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ముక్కెర రామస్వామి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని మండిపడ్డారు. దీంతో మధ్యతరగతి కుటుంబాలు బతుకలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. గత తొమ్మిది సంవత్సరాలు డిగ్రీలు చేతపట్టుకొని ప్రభుత్వ కొలువులకోసం ఎదురుచూస్తున్న వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. దీంతో కుటుంబానికి భారంగా జీవించడం ఇష్టంలేని పలువురు ఆటో డ్రైవర్లుగా, బట్టల షాపుల్లో కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కేటాయింపులను కుదించడంతో కూలీల బతుకులు ఆగమవుతున్నాయన్నారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తూ కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూరుస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళిత, గిరిజన, మైనార్టీలకు ఉప ప్రణాళిక నిధుల సబ్సిడీలను 50 శాతం వరకు తగ్గించాయన్నారు. అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు, బీసీ లోన్లు, గృహలక్ష్మి వంటి పథకాలను ప్రవేశపెట్టి ఎన్నికల జిమ్మిక్కుగా వాడుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కరీమాబాద్ జోన్ కమిటీ సభ్యులు గున్నాల ప్రభాకర్, ఎండి ఆలం, అప్పాజీ, వాణి, మీరు షాజియా, మాదాసి దివ్య, మేకల సరిత, ఎండి జుబేదా, ఎస్ కే ఇస్మాయిల్, యాకూబ్ పాషా, రాఘవరెడ్డి, లక్ష్మి, సూరయ్య, మాశు, రహిమ, రవీందర్, మురళి, రాజ్ కుమార్, రాజేందర్, ఆనందం పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు ముగ్గురు మృతి





**వరంగల్ వాయిస్, కాటారం :** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదం నెలకొంది. మంగళవారం రెండు వేర్వేరు ప్రాంతాల్లో పిడుగు పాటుకు ఒక రైతు, ఇద్దరు కూలీలు మృత్యువాత పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గూడూరి రాజేశ్వరరావు (46) వ్యవసాయ కూలిగా జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే వరి పొలంలో కలుపు తీస్తుండగా పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ జీవనాధారాన్ని కోల్పోవడంతో వారు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. అదేవిధంగా చిట్యాల మండల కైలాపూర్ వద్ద పిడుగుపాటుతో ఇద్దరు మహిళ కూలీల మృతి చెందారు. గ్రామానికి చెందిన చెలివేరు సరిత (30), నెరిపటి మమత (32) మిరప నారు పెడుతుండగా పిడుగు పడింది. దీంతో ఇద్దరు మహిళ కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో భూపాలపల్లి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది.

# రేపు విష్ణు పంచాయతనయాగం

### ఏర్పాట్లు చేస్తున్న శ్రీ భద్రకాళీ దేవస్థానం అధికారులు

### 10న వద్దిపర్తి పద్మాకర్ చే భద్రకాళి వైభవ ప్రవచనం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సకల జనులు శ్రేయస్సును కాంక్షించి లోకకల్యాణార్ధం చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే 6వ తేదీ బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వ్రతము, విష్ణు పంచాయతనయాగమును అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.శేషుభారతి, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ఉదయమే భక్తులచే ఉపవాస దీక్షకు సంకల్పం చేయనుననట్లు ప్రకటించారు. సాయంత్రం 6.30గంటలకు అమ్మవారిని శ్రీకృష్ణునిగా అలంకరించి విశేష పూజాదికములు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అమ్మవారినిక కృష్ణునిగా అలంకరించేందుకు సుమారు గంట సమయం పడుతుందని, అలంకరణ పూర్తికాగానే సాయంకాలం 7.30గంటలనుంచి అమ్మవారికి విశేష పూజాదికములు జరిపి 21 రకాల భోగములను నివేదిస్తారని, పూజానంతరం భక్తులకు ప్రసాద వితరణ చేయనున్నారు.

**10న భద్రకాళి వైభవ ప్రవచనం..**

ప్రఖ్యాత ప్రవచనకర్త మహా సహస్రావధాని శ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారిచే ఈనెల 10వ తేదీ సాయంత్రం 5గంటలకు భద్రకాళి వైభవం ప్రవచనం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ శేషుభారతి, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ప్రణవ పీఠం, వరంగల్ శాఖ, భద్రకాళి దేవస్థానం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించున్నట్లు వెల్లడించారు. దీనికి సంబందించిన వాల్ పోస్టర్ ను మంగళవారం భద్రకాళి ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు.

# స్వఛ్ఛత దిశగా అడుగులు

### అత్యుత్తమ పారిశుద్ధ్య విదానాలు అమలు
### మేయర్ గుండు సుధారాణి
### ఇంగ్లాండ్ డిప్యూటీ కాన్సులేట్ గ్యారెత్ విన్ ఓవెన్ నగర పర్యటన
### కుడా కార్యాలయంలో అధికారులతో సమావేశం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** చారిత్రక ఓరుగల్లు నగరాన్ని స్వచ్ఛత దిశగా నడిపించేందుకు అత్యుత్తమ పారిశుద్ధ్య విదానాలు అమలు చేస్తున్నామని గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి తెలిపారు. ఒక రోజు పర్యటన నిమిత్తం మంగళవారం నగరానికి వచ్చిన ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ఇంగ్లాండ్ డిప్యూటీ కాన్సులేట్ జనరల్ గారెట్ ఓవెన్ ను హనుమకొండలోని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మెన్ సుందర్ రాజ్ యాదవ్, కుడా వైస్ చైర్మన్, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషాలు కలిసి పూల మొక్కలను అందజేసి ఆహ్వానించారు. అనంతరం కుడా కార్యాలయంలో విదేశాల ప్రతినిధులతో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో వరంగల్ మహా నగరంలో పట్టణ ప్రగతి, సాధారణ నిధులు, సీఎం అసురెన్స్, స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్, స్మార్ట్ సిటీ తదితర పథకాలు అమలవుతున్న ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల విధానాలను దృశ్యరూప ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఇంగ్లాండ్ డిప్యూటీ కాన్సులేట్ జనరల్ గ్యారెత్ విన్ ఓవెన్ మాట్లాడుతూ ఇక్కడ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు బాగున్నాయంటూ అధికారులను ప్రశంసించారు. భవిష్యత్తులో తమ దేశం సహాయ సహకారాలు అందించుటకు కృషి చేస్తామన్నారు. వారి సందేహాలను కమిషనర్, మేయర్ నివృత్తి చేశారు. అనంతరం శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాన్సులేట్ అధికారి నళిని రఘురామన్, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, స్మార్ట్ సిటీ పీఎంసీ ఆనంద్ ఓలేటి, బల్దియా ఈఈ సంజయ్ కుమార్, కుడా ఈఈ భీమ్ రావు, ఆస్కి ప్రతినిధి డాక్టర్ రాజ్ మోహన్ తో పాటు ఆస్కి సిబ్బంది అవినాష్, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని ఎస్ ఆర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అభివృద్ధి కమిటీ చైర్మన్, తెలంగాణ ఉద్యమ కారుడు కేతిరి రాజశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాసాని శ్రీలత, ఉపాధ్యాయులు రాచర్ల మహేందర్, అల్లం లూర్థు రెడ్డిలను పూల దండలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ నగర్ కాలనీ పెద్దలు మచ్చర్ల స్టాలిన్, కేతిరి సమ్మక్క, మార్త సుభాష్, హైమావతి, వీణమాల, మీనయ్య, కుడికాల పద్మ, సింగారపు సరిత, రేణుక, పసులోది వినయ్, పల్లెపు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మహిళల ఫిర్యాదులపై పోలీసు అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులకు సూచించారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని మంగళవారం కేయూసీలోని సెనేట్ సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్న లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యేందుకుగాను స్టేషన్ అధికారులు యత్నించాలన్నారు. మహిళా పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు మురలీధర్, రవీందర్, సీతారాం, ట్రైనీ ఐపీఎస్ అంకిత్ తో పాటు ఏసీపీలు, ఇన్సెస్పెక్టర్లు, సబ్-ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com